క్లుప్తంగా

మరింత సమర్థవంతంగా వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్



పోలింరెడ్డి సునీల్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న బుడితి సుమన్

నరసాపురం: వైఎస్సార్ సీపీ ఐటి వింగ్ విభాగం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు బుడితి సుమన్ అన్నారు. ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన సుమన్ శనివారం ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పోలింరెడ్డి సునీల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు దిగినా పార్టీ ఐటీ విభాగం కార్యకర్తలు వెనుకంజ వేయరన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ ఐటీ విభాగాన్ని మరింత బలపరిచేవిధంగా తీసుకోవాల్సిన చర్యలపై సునీల్ సూచనలు చేశారని సుమన్ వివరించారు.

డ్రగ్స్ నియంత్రణపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: నేటి యువత డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా తమ జీవన విధానాన్ని నిర్దేశించుకోవాలని పట్టణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక ఆదిత్య జూనియర్ కళాశాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల విద్య అంటే ఆకర్షణీయమైన టీనేజీ వయస్సు అని అన్నారు. విద్యార్థి దశలో ప్రతి విద్యార్థీ ఏకాగ్రతతో మెలగాలన్నారు. మంచి కన్నా చెడు అత్యంత వేగంగా ఆకర్షిస్తుందనే విషయాన్ని విద్యార్థులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కలశ పూజలు

పెనుగొండ: మండలంలోని సిద్ధాంతం బస్టాండ్ సెంటర్‌లో గురుభవానీ శ్రీనివాసు ఆధ్వర్యంలో కలశ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి 150 కలశలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి సహస్ర నామార్చనలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకంలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం సుమారు 200 మంది భవానీ మాలధారులు నిప్పుల గుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

పాలకొల్లు(సెంట్రల్): స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ అటానమస్ కళాశాలలో మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నయీ చేతన 3.0 లో భాగంగా జెండర్ బేస్డ్ కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ప్రిన్సిపాల్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తొలుత కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ సహకారంతో బాలికల విద్యపై అవగాహన కల్పించారు. అనంతరం ఉమెన్ పవర్ అండ్ అన్‌స్టాపబుల్ ప్రోగ్రెస్ అంశంపై ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పి.శ్యామ్ కుమార్, ఆయుష్ వైద్యురాలు జీడీఎస్ మల్లీశ్వరి, డాక్టర్ గిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి అనుమతి

నరసాపురం: వైఎన్ కళాశాలలో ఫిబ్రవరి నెలలో కేంద్ర ప్రభుత్వం వారి యువజన, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా శిబిరం నిర్వహణకు అనుమతి వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు చెప్పారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, యూత్ ఆఫీసర్ సైదా నాయక్, ఎన్ సంజయ్‌లు శనివారం కళాశాలకు వచ్చి ఈమేరకు అనుమతి లేఖను ప్రిన్సిపాల్‌కు అందించారు. కళాశాల కోశాధికారి పోలిశెట్టి రఘురామారావు మాట్లాడుతూ ఈ శిబిరంలో 12 రాష్ట్రాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణకు కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ రూ.10 లక్షలు ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ గంధం రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారులు చింతా సోమేశ్వర్, ఎస్.యాకోబ్, చీర్ల రవి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

పాలకొల్లు సెంట్రల్: గణితశాస్త్రం సాంకేతిక రంగాల్లో పరిశోధనలకు ఎంతగానో దోహదపడుతుందని గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని గణిత అధ్యాపకుడు ఇ.వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట ప్రసాద్ మాట్లాడుతూ నిరంతరం మారుతున్న వివిధ రంగాలలో గణిత శాస్త్రం నైపుణ్యం అత్యంత కీలకంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రామానుజన్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై శివప్రసాద్ వర్మ, వాసంతి పాల్గొన్నారు.

గ్రామాల్లో జననేత జన్మదిన సందడి

కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేసిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లు అర్బన్: పోడూరు మండలం జిన్నూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: ప్రజాక్షేత్రంలో ఒంటరి పోరాటం చేస్తున్న యోధుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా యళ్లవానిగరువు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గుడాల గోపి కేక్ కట్ చేశారు. అనంతరం గాంధీబొమ్మల సెంటర్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గాంధీబొమ్మల సెంటర్‌లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ బొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాహుల్ వృద్ధాశ్రమంలోనూ, విశ్వమానవ వేదిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు, దుప్పట్లు అందజేసి పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, చేగొండి సూర్యప్రకాష్, సాలా నరసయ్య, కుంచిలపల్లి విన్నిస్టన్‌బాబు, కర్రా జయసరిత, మద్దా చంద్రకళ, ఖండవల్లి వాసు, పెదపాటి పెద్దిరాజు, విప్పర్తి ప్రభాకరరావు, చందక సత్తిబాబు, ఎం మైఖేల్‌రాజు, జోగాడ ఉమామహేశ్వరరావు, బోనం బులి వెంకన్న, గుర్రాల వెంకట్రావు, బొడ్డేటిసూర్యనారాయణ, కోరాడ శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, పాలపర్తి కృపనాథ్, చెన్ను విజయ్, మడికి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రికార్డు స్థాయిలో సంక్షేమం

నరసాపురం: రికార్డు స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని వైఎస్సార్‌సీపీ కేంద్ర పాలకమండలి సభ్యుడు పీడీ రాజు అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా లేని లోటును ప్రజలు అతి తక్కువసమయంలోనే గుర్తించారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకను శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలోకట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా పీడీ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులను గాలికొదిలేసిందని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, ఇంజేటి జాన్‌కెనడీ, కడలి పెద్దిరాజు, బందన పూర్ణచంద్రరావు, పప్పుల రామారావు, కావలి నాని, గుబ్బల రాధాకృష్ణ, బర్రి శంకరం, కౌన్సిలర్లు బర్రి జయరాజు, సిర్రా కాంతమ్మ, మల్లాడి బుజ్జి, బళ్ల తాతాజీ, శిరిగినీడి వెంకన్న, అరుందతీపేట కేసీఆర్, పాలా రాంబాబు పాల్గొన్నారు. అలాగే వైస్సార్ సీపీ మండల యూత్ విభాగం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మండల యూత్ అధ్యక్షుడు చినిమిల్లి చంద్రశేఖర్, మొగల్తూరు మండల యూత్ అధ్యక్షుడు వేగ్గి రాజశేఖర్, వల్లభుని శేఖర్, కడలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్‌లో సర్పంచ్ పడవల సత్యనారాయణ, క్రర్రి ఏసుబాబులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో నాయకులు కుక్కల కృష్ణ మోహన్, కొల్లాబత్తుల రవికుమార్, బర్రి వెంకన్న, పడవల సత్యనారాయణ, సంకు రాము,వేగి బాబి, కోనాల ప్రసాద్, కొత్తపల్లి బాబి, తన్నీడి గిరి, శంకరపు శ్రీనివాసరావు, కుక్కల మణి, ప్రత్తి రాంబాబు, బొక్కా నాగరాజు, పెద్దిరాజు, షేక్ బాషా, గురుజు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలోని పేద ప్రజలంతా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూస్తున్నారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పోడూరు మండలం జిన్నూరులో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు ఆనందప్రకాష్ ముఖ్య అతిథి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డీటీడీసీ బాబు సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు జక్కంశెట్టి రాముడు, భూపతిరాజు సూరపరాజు, తొండ శ్రీనివాస్, గుబ్బల ఆనందరావు, తెన్నేటి సామ్యూల్, చింతపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రావిపాడులో....

రావిపాడులో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా యూత్ కార్యదర్శి దేవ రాజేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వడ్డి సంజయ్‌కుమార్, వీరా మల్లికార్జునరావు, జల్లి మురళీకృష్ణ, పెచ్చెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

తూర్పుపాలెంలో

తూర్పుపాలెంలోని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, పోతుమూడి రామచంద్రరావు, ఇర్రింకి శ్రీనివాస్, రావి రత్నకుమార్, పోలిశెట్టి వనమరాజు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం యలమంచిలి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ రావూరి వెంకటరమణ ఇంటి వద్ద కేక్ కట్ చేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు చివటపు నాగేశ్వరరావు, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, మల్లుల బుజ్జి, మేడిద ఆనందరావు, మల్లుల నారాయణమూర్తి, గుబ్బల జగన్, ఆకుల సూరిబాబు, గవర సురేంద్ర, ముద్రగళ్ల సురేష్, జక్కంశెట్టి రమేష్ పాల్గొన్నారు. కాజ బైపాస్ సెంటర్‌లో కాజ తూర్పు, కాజ పడమర సర్పంచ్‌లు పాలంకి శ్రీనివాసరావు, గుబ్బల వేణు గోపాల స్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుబ్బల రామకృష్ణ ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో పెచ్చెట్టి విష్ణు, కడలి త్రినాథ్, తాడి సన్ని, మామిడిశెట్టి సత్యనారాయణ, చింతాడి జయరాజు తదితరులు పాల్గొన్నారు. పెనుమర్రు హరిజనపేటలో కూడా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో పాకా సూర్యనారాయణ, గుడాల సరేష్, కవురు మాధవ రావు, బాలం ఆనంద్, నక్కా శ్రీకాంత్, నక్కా సూర్యతేజ పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలో పలు గ్రామాలలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఎస్.ఇల్లిందలపర్రులో ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో, జుత్తిగలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో, సత్తారామేశ్వరంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు టి అయ్యప్పరెడ్డి ఆధ్వర్యంలో, వెలగలేరులో రాష్ట్రమౌలిక వసతుల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు హరి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిపారు. పెనుమంట్రలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి కట్ చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

పేదలకు అండగా జగన్

పెనుగొండ: పేద ప్రజలకు అండగా నిలిచి సంక్షేమాన్ని అందించిన జననేత మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వారి మనస్సుల్లో నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి అన్నారు. శనివారం పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్ మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుగొండ కోడి పందేల దిబ్బలో లబ్ధిదారులు ఆధ్వర్యంలోనూ, పెనుగొండ ఎస్వీకేపీ కూడలిలో యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దంపనబోయిన బాబూరావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రామిరెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబి రెడ్డి, అనుబంధ విభాగాల కన్వీనర్లు పలివెల శ్రీను, తిక్కరెడ్డి పవన్, నౌడు దుర్గారావు, నక్కా శ్రీను,
జెంత్రీ శ్రీను, నూలి పవన్, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, వెలగల శ్రీనివాస రెడడ్డి, గుడాల దుర్గారావు, ఆసు నగరి, దివి గణపతి, చెవ్వేటి రాజు పాల్గొన్నారు. ఇలపర్రులో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఎంపీటీసీ పడపట్ల పద్మ నాగేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, దేవలో వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, ఉప సర్పంచ్ సాక సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో, సిద్ధాంతంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు, జోగి గోపాలకృష్ణ, శీలం ఏడుకొండలు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

ఆచంట మండలంలో

ఆచంటలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశబుూరు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, మండల కన్వీనరు జక్కంశెట్టి చంటి, శేషమ్మ సర్పంచ్ జక్కంశెట్టి శ్రీరాములు, మాజీ ఎంపీపీ మట్టా ఆనందకుమార్, పార్టీ నాయకులు కోట వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి సత్యనారాయణ, పిల్లి రుద్ర ప్రసాద్, బొంతు శ్రీను, దొమ్మేటి రాంబాబు, పోలిశెట్టి వనమరాజు, కుక్కల కిరణ్ పాల్గొన్నారు. కచేరీ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్ ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మనవర్తి విజయకుమార్, దేవిరెడ్డి రాంబాబు, వస్కా ఉమేష్, తప్పెట్ల వెంకట్రావు, ఉల్లం రామానుజం పాల్గొన్నారు.



పెనుగొండ: ఆచంట కచేరీ సెంటర్‌లో వృద్ధులకు పండ్లు పంచుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నరసాపురం: వైఎస్సార్‌సీపీ యూత్ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందిస్తున్న దృశ్యం



మొగల్తూరు: గాంధీ బొమ్మల సెంటర్లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



యలమంచిలి: జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును వేడుకగా చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెనుమంట్ర: జుత్తిగలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

పెనుగొండ: ప్రజలకు ఎన్నో సేవలందించిన విశ్రాంత ఉద్యోగులు వృద్ధాప్యంలో ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందాలని విశ్రాంత తెలుగు అధ్యాపకుడు డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహనరావు అన్నారు. శనివారం చెరుకువాడ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో 80 సంవత్సరాలు నిండిన విశ్రాంత ఉద్యోగులు అల్లూరి పాండురాజు, ఇవటూరి చంద్రశేఖరరావు, జేళ్లళ్ల సాంబశివరావు, టి.లక్ష్మీనారాయణ రెడ్డి, పుసులూరి సూర్యనారాయణ మూర్తిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు టి.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి వీఎస్ఎస్ రత్నాజీరావు, కోశాధికారి టీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

నరసాపురం: పట్టణంలో పారిశుద్ధ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఎం .అంజయ్య శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కమిషనర్ 11, 29 వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ రోడ్లపై చెత్త నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ శానిటరీ అధికారులు ఉన్నారు.

ఉపగ్రహ ప్రయోగాలపై అవగాహన

నరసాపురం రూరల్: ఇంజినీరింగ్ విద్యార్థులు ఉపగ్రహ ప్రయోగం, ఉపగ్రహ వాహకాలు ఆధునిక పద్ధతులపై అవగాహనను పెంపొందించుకోవాలని ఐఐటి సమన్వయకర్త జీబీ క్రిస్టినా అన్నారు. శనివారం సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈటీ, హెచ్ఎల్ఎస్‌లు సంయుక్తంగా ఉపగ్రహ కమ్యూనికేషన్, యాంటెన్నా ప్రాపగేషన్, ఉపగ్రహ ప్రయోగం, ప్రమోగ వాహనాలలో ఆధునిక పద్ధతులపై రెండు రోజుల వర్క్‌షాపు ముగింపు సభను శనివారం నిర్వహించారు. అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, ట్రెజరర్ కేవీ స్వామి, పాలకవర్గ సభ్యుడు అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



పెనుమంట్ర: నెలమూరులో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ నాగరాణి

పెనుమంట్ర: భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని కలెక్టర్ నాగరాణి అన్నారు. మండలంలోని నెలమూరులో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హాజరై ప్రజలనుండి వచ్చిన వినతులను పరిశీలించారు. అనంతరం జగనన్న కాలనీని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌తో కలిసి సందర్శించారు. ప్రజల రాకపోకలకు సరైన రహదారి లేక ఇబ్బందిపడుతున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్‌కు చూపించి వివరించారు. రహదారి ఏర్పాటుకు స్థల సేకరణకు చర్యలు తీసుకుని ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ దాసి రాజు, తహసీల్దార్ వై.రవికుమార్, సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు. ఉప సర్పంచ్ మోహనరావు, ఎంపీడీఓ బీవీఎస్ శర్మ, ఎంపీటీసీ సభ్యురాలు నాగరాజులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: మండలంలోని వేముదీవి ఈస్ట్, వేములదీవి వెస్ట్ గ్రామాల్లో శనివారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో మొత్తం 53 ఫిర్యాదులు అందాయని డిప్యూటీ తహసీల్దార్ ఎస్ఎస్ఎస్‌వి ప్రసాద్ తెలిపార. సర్పంచ్‌లు ఒడుగు ఏసుబాబు, తిరుమాని శ్రీను, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, అడ్డాల శ్రీను, మాజీ ఎంపీపీ కొండేటి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో మీ సమస్యలను లిఖితపూర్వకంగా అందచేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తహసిల్దార్ కె రాజ కిశోర్ సూచించారు. మండలంలోని వారతిప్ప, మోడి గ్రామాల్లో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మోడి గ్రామంలో 5 వినతులు, వారతిప్ప గ్రామంలో 10 వినతులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుమాని శాంత కుమారి, సర్వేయర్ ధన్‌రాజ్, ఆర్ఐ నిరంజన్, దేవదాయ శాఖ ఈఓ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పాలకొల్లు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు. పోడూరు మండలం జగన్నాథపురంలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడాల శిరీష చంటి ఆర్ఐ కందుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: రైతులు ఎదుర్కొంటున్న భూమి సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి గ్రామంలో రెండవ విడత రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ పూడి డేవిడ్ సన్ చెప్పారు. మీ భూమి మీ హక్కు నినాదంతో శనివారం గుంపర్రు, కాంభొట్లపాలెం గ్రామాలలో గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గుంపర్రులో 27 దరఖాస్తులు, కాంభొట్లపాలెంలో 20 దరఖాస్తులు వచ్చాయని డీటీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తుంగా అమూల్య, అనిశెట్టి మల్లిక, గుంపర్రు నీటి సంఘ అధ్యక్షుడు జడ్డు రాజేష్ పాల్గొన్నారు.

ఆచంట రహదారి నిర్మాణానికి కృషి

పెనుగొండ: ఎన్ని అడ్డంకులు వచ్చినా నియోజకవర్గ కేంద్రమైన ఆచంట ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టి తీరుతామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం ఆచంట, ఇలపర్రు గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆచంట మార్టేరు రహదారిలో ఆచంట సెంటర్‌లో కొంతమేర విస్తరణ జరగకుండా పనులు నిలిచిపోయాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, గొడవర్తి శ్రీరాములు, కేతా మీరయ్య, తహసీల్దారు జి కనకరాజు, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, తహసీల్దారు జి.అనితకుమారి, కేతా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులోకి బ్యాంకింగ్ సేవలు

నరసాపురం: పేదలకు అందుబాటులోకి మరింతగా బ్యాంకింగ్ సేవలు రావాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సెంట్రల్ బ్యాంక్ 112వ వార్షికోత్సవాన్నిను శనివారం బ్యాంక్ నరసాపురం శాఖ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. బ్యాంక్ మేనేజర్ టి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన మార్గం ఉత్తమం

నరసాపురం: ప్రపంచ శాంతికి, పూర్తి ఆరోగ్యానికి ధ్యానం ఉత్తమమైనదని సీనియర్ పిరమిడ్ మాస్టర్ తాడిమేటి కృష్ణవేణి అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యాన్యం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీవీ భారతి, తిరుమాని నాగమల్లేశ్వరరావు, కొపనాతి శశికళ పాల్గొన్నారు.